www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు


శనివారం 13, జూలై 2024 | పేజీలు: 04

# పాలకుర్తిలో సురేష్ బాబుకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే

## నాపై చేసిన విష ప్రచారాలను నమ్మొద్దు..

- జరిగిన దాడికి యశస్విని రెడ్డికి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డికి ఎలాంటి సంబంధం లేదు..
- అండగా ఉంటానని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి భరోసా..
- నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామిని అవుతా.. సురేష్‌బాబు నాయక్





పాలకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి సైదులు)–జులై 12:

**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డితో పాటు ఎమ్మెల్యే పిఏలు తనపై దాడి చేయించారని చేస్తున్న విషయాన్ని ఇందు ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని ఎల్‌హెచ్‌పిఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకులు మాలోతు సురేష్ నాయక్ స్పష్టం చేశారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో సురేష్ నాయక్ మాట్లాడారు.**

తనపై జరిగిన దాడి రాష్ట్రవ్యాప్తంగా సంచలనం అయ్యిందని అన్నారు. దాడిలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డికి, వారి వ్యక్తిగత సహాయకులకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దాడి చేయించారని నియోజకవర్గంలో కొందరు గిట్టని వ్యక్తులు ప్రచారం చేస్తున్నారని, దుష్ప్రచారాలను నియోజకవర్గ ప్రజలు, గిరిజన నేతలు, గిరిజన కుల సంఘాల మిగతా 2లో..

# అన్నధాతల అభిప్రాయం మేరకే రైతు భరోసా

- 10 ఎకరాల పరిమితికి రైతు భరోసా.. లేదంటే పంట గిట్టుబాటు ధరకు అదనపు బోనస్ చెల్లించాలి
- పిల్లల చదువులు, ఇంటి లోన్ కోసం ఐటీ రిటర్న్స్ దాఖలు చేసిన వారికి పథకం వర్తింపజేయాలి
- రైతు భరోసా విధివిధానాలపై వనపర్తి వర్క్ షాప్‌లో రైతుల సూచనలు
- అభిప్రాయ సేకరణ జరిపిన మంత్రులు తుమ్మల, పొంగులేటి, జూపల్లి, ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ (జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి):

**రైతు భరోసా అమలు** విధివిధానాలపై రైతుల నుంచి సలహాలు, సూచనల కోసం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల నుంచి శుక్రవారం వనపర్తి జిల్లా కలెక్టరేట్‌లో స్థానిక శాసన సభ్యులు మేఘా రెడ్డి అధ్యక్షతన వర్క్ షాప్ నిర్వహించారు. కార్యక్రమానికి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, ఉమ్మడి మిగతా 2లో..







# మొక్కలు నాటడం ప్రతిఒక్కరి బాధ్యత

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ, (నేటి ఫోకస్ న్యూస్), జూలై 12:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడలో 6వ వార్డ్ ఇందిరమ్మ కాలనిలో మిర్యాలగూడ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి అన్న ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి హాజరై మొక్కలు నాటడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ మానవ జీవనంలో వృక్షాల పాత్ర చాలా కీలకం వనాలు ఉంటేనే వర్షాలు పడతాయి, వనాల పైనే ఎన్నో జీవరాశులు ఆధారపడి జీవిస్తుంటాయి. మనకి ఆరోగ్రకరమైన ఆక్సిజన్ కావాలి అన్నా కూడా మొక్కలను అధికంగా పెంచుతూ వనాలను పెంచాలని అలాగే మొక్కలు నాటడం అనేది ప్రతిఒక్కరి సామాజిక బాధ్యత గా తీసుకొని పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యేని లే అవుట్ 4లో రోడ్ల నిర్మాణం చేపట్టాలని కాలనీ వాసులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## బదిలీపై వెళ్తున్న ఎస్ఐకి వీడ్కోలు

- నూతన ఎస్ఐకి స్వాగతం పలికిన భీమ్రా మాజీ సర్పంచ్ బస్వరాజ్ పాటిల్

**ఫోకస్ న్యూస్, కంగ్టి:**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలంలో ఎస్ఐ గా విధులు నిర్వర్తించిన ఎన్.విశ్వజన్ బదిలీపై సంగారెడ్డిలోని టు టౌన్ ఎస్ఐ గావెళ్ళారు. ఆయన స్థానంలో కంగ్టి ఎస్ఐగా ఎస్.విజయ్ కుమార్ భాద్యతలు స్వీకరించారు.విషయం తెలుసుకుని భీమ్రా మాజీ సర్పంచ్ బస్వారాజ్ పాటిల్, నరేష్ రావు ఎన్.ప్రకాశ్ పండ్రే.విలాస్ రావ్, బదిలీ అయిన ఎస్ఐ ఎన్.విస్వజన్‌కి శాలువాతో సన్మానించి వీడ్కోలు పలికారు. కొత్తగా కంగ్టి ఎస్ఐగా భాద్యతలు స్వీకరించిన ఎస్.విజయ్ కుమార్‌కి శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు.







# పాలకుర్తి నియోజకవర్గంలో సురేష్ బాబుకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

(మొదటిపేజీ తరువాయి..)

నాయకులు నమ్మకూడదని కోరారు. నియోజక వర్గ ప్రజల సమస్యలపై నిత్యం ప్రశ్నించే గొంతుకనవుతానని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి తోడుగా భాగస్వామినవ్వుతానన్నారు. ప్రతి విషయంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అండగా ఉంటానని భరోసా ఇచ్చారని తెలిపారు. నాకు జరిగిన అన్యాయం పట్ల ఎమ్మెల్యే చలించిపోయారని తెలిపారు. మా అమ్మానాన్నల బాధను ఎమ్మెల్యే అర్థం చేసుకున్నారని, మరియు ఎమ్మెల్యే కల్పించిన బరోసాతో సంతృప్తి చెందానని అన్నారు. సమాజానికి అన్యాయం జరిగితే ఊరుకోబోవునని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.. ఎవరికి లొంగ బోనని, భయపడే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. దాడులు జరిగిన సురేష్ నాయక్ లొంగి పోయాడనే వదంతులను ప్రజలు నమ్మరాదని కోరారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేయబోయే నియోజకవర్గ అభివృద్ధిలో వారికి తోడుగా ఉంటానని అన్నారు. సురేష్ బాబు నాయక్ అన్నారు ఈ కార్యక్రమంలో తండావాసులు వివిధ గ్రామ ప్రజలు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అన్నదాతల అభిప్రాయాల మేరకే రైతుభరోసా









(మొదటిపేజీ తరువాయి..)

జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కలెక్టర్ లు, వ్యవసాయ శాఖ అధికారులు హాజరయ్యారు. కాగా ఉమ్మడి జిల్లా నుంచి విచ్చేసిన రైతులు, రైతు సంఘాల నేతలు, న్యాయవాదులు, వైద్యుల నుంచి మంత్రులు లిఖితపూర్వకంగా అభిప్రాయాలను సేకరించారు. సాగు చేసే ప్రతి రైతుకు సర్వే నంబర్ ఆధారంగా రైతు భరోసా ఇవ్వాలని, 10 ఎకరాల పరిమితి పెట్టి రైతులందరికీ అమలు చేయాలని రైతులను సూచించారు. కౌలు రైతులకూ రైతు భరోసా ఇవ్వాలని, పట్టా రైతుకు దక్కే పదివేలలో కౌలు రైతుకు సగం మొత్తం.. అంటే 5వేలు ఇవ్వాలని సూచనలు చేశారు. విధి విధానాల రూపకల్పనలో తెల్ల రేషన్ కార్డు లేని వారికి, ఐటీ రిటర్న్ దాతలు చేసిన వారికి పెట్టుబడి సాయం ఇవ్వమని నిబంధన పెట్టొద్దని విజ్ఞప్తి చేశారు. తమ పిల్లల చదువుల కోసం, ఇంటి లోన్ కోసం బ్యాంకు రుణాలు పొందేందుకు ఐటీ రిటర్న్ దాఖలు చేశామని అందువల్ల ఐటీ రిటర్న్ దాఖలు చేసిన వారికి కూడా పథకం అమలు చేయాలని లేదంటే పంట గిట్టుబాటు ధరకు అదనపు బోనస్ చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మేఘారెడ్డి, రాజేష్ రెడ్డి, వంశీకృష్ణ, మధుసూదన్ రెడ్డి, వాకిటి శ్రీహరి, అనిరుద్ రెడ్డి, పర్ణిక రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, గద్వాల మాజీ జెడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్య, వ్యవసాయ శాఖ కమిషనర్ రఘునందన్ రావు, మహబూబ్నగర్ కలెక్టర్ విజయేంద్ర బోయి, వనపర్తి కలెక్టర్ సంచిత్ గంగ్వార్, నాగర్ కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్, నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం..: తుమ్మల

ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీని వ్యవసాయ రంగాన్ని చిన్న సన్నకారు రైతులను కాపాడుకునేందుకు రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి కృషి చేస్తుందని అన్నారు. వందల ఎకరాలు ఉన్న భూస్వాములకు కొండలు, పోరంబోకు, గుట్టలు, లేఅవుట్లు అయిన వాటికి సైతం రైతు భరోసా ఇవ్వలేమని తేల్చి చెప్పారు.

### రైతులను అన్ని విధాల ఆదుకుంటాం..: జూపల్లి

రాష్ట్రం ఏర్పడే నాటికి ఎనిమిది లక్షల కోట్లు అప్పు ఉందని, రైతులకు న్యాయం చేసేందుకు, అన్ని విధాలుగా ఆదుకునేందుకే ఒక నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికను రచించి రైతుల అభిప్రాయం మేరకు రైతు భరోసా అభిప్రాయ సేకరణ చేపట్టడం జరిగిందన్నారు.

### భూస్వాములు, ఆర్థికంగా ఉన్నవారు రైతు భరోసాను వదులుకోవాలి..: చిన్నారెడ్డి

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో 10 ఎకరాల కంటే తక్కువ ఉన్న రైతులు 90% పైగా ఉన్నారని వారందరికీ రైతు భరోసా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ఎవరైతే ఆర్థికంగా బాగున్నారో అలాంటి రైతులు స్వచ్ఛందంగా రైతు భరోసా వదులుకోవాలని సూచించారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి

పెద్దవంగర (నేటి ఫోకస్ న్యూస్) జూలై 12

మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త అనాపురం శ్రీనివాస్ తండ్రి సొమెద్రి గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి శుక్రవారం సాయంత్రం శ్రీనివాస్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంతకుముందు ఆయన తండ్రి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్, నాయకులు రంగు మురళి, ముత్తినేని శ్రీనివాస్, వెంకన్న నాయక్, వేణు, హరికృష్ణ, తదితరులు ఉన్నారు

## యువత చెడు వ్యసనాలకు బానిసలు కావద్దు

**నాచారం సీఐ రుద్వీర్ కుమార్**

నేటి ఫోకస్ న్యూస్, నాచారం:



హబ్సిగూడ లో శ్రీ మేధా జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలపై నాచారం సీఐ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సదస్సులో సిఐ రుద్వీర్ కుమార్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితం నాశనం చేసుకోవద్దని డ్రగ్స్ మహమ్మారి కి అలవాటు పడవద్దని, అదేవిధంగా సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై వెంకటయ్య, సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు

## యువకులతో పోటీపడుతున్న సీనియర్ సిటిజన్స్

**క్యారం బోర్డు, చెస్ పోటీలను ప్రారంభించిన కార్పొరేటర్ ముద్దం.**

ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్ పల్లి కంటోన్మెంట్ జూలై 11:

సీనియర్ సిటిజన్ వ్యాయామంతో పాటు వివిధ క్రీడలలో పాల్గొని, శారీరక దృఢంగా ఉండాలని, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తెలిపారు. శుక్రవారం నాడు ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లోని పి.వి ఎన్ క్లేవ్ లో సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ఫర్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ సాసేజ్ వారి ఆధ్వర్యంలో క్యారం బోర్డు, చెస్ గేమ్స్ లను ప్రారంభించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి గేమ్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డివిజన్ లోని సీనియర్ సిటిజన్ వారితో నాకు ఎన్నో ఏండ్ల అనుబంధం ఉందని, వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు వస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో వారికి ఇంకా ఏమైనా అవసరాలు ఉంటే సహకరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బానయ్య, శేష సాయి, పివి ఎన్క్లేవ్ సీనియర్ సిటిజన్స్ శ్యాంసుందర్, సూర్య ప్రకాష్, సుధాకర్ రావు, విజయకుమార్, మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో ఆదర్శంగా బోడుప్పల్ “5వ డివిజన్”

- **32 లక్షలు శరవేగంగా సిసి రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణ పనులు**
- **పనులను పరిశీలించిన కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి**

బోడుప్పల్ ,నేటి ఫోకస్ న్యూస్:

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్లో కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి ఆధ్వర్యంలో ఐఏసిటి కాలనీ రోడ్ నెంబర్ 01 నుండి బుద్ధ నగర్ 40 ఫీట్ రోడ్డు వరకు సిసి రోడ్డు నిర్మాణ పనులు శరవేయంగా జరుగుతున్నాయి. సుమారు 32 లక్షల నిధులతో ప్రారంభమైన సిసి రోడ్డు, నూతన డ్రైనేజ్ పైప్ లైన్ పనులను కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి స్వయంగా పరిశీలించి నాణ్యతలో రాజీ పడకుండా పనులు చేయాలని సదరు కాంట్రాక్టులకు ఆదేశించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి మాట్లాడుతూ ఎన్ఐఎన్ కాలనీ,భీమ్ రెడ్డి నగర్ కాలనీ, ఐఏసిటి కాలనీలల



ప్రజల సౌకర్యార్థం చాలా రోజులుగా పెండింగ్ లో ఉన్న రోడ్డు పనులను పూర్తి చేస్తున్నామని అన్నారు. అంతేకాకుండా ఐదవ డివిజన్లో 99 శాతం రోడ్డు పనులు పూర్తి చేసి డివిజన్ ఆదర్శవంతంగా తీర్చిదిద్దామని,ప్రజలకు సరిపడ త్రాగునీరు అందిస్తూ మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తున్నామని సింగిరెడ్డి పద్మారెడ్డి అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పబ్బు సత్యనారాయణ,రమేష్ రెడ్డి,ఎన్ వెంకటేశం,రవిరెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ బోల్తా పడి రైతు మృతి

మాడుగులపల్లి / నేటి ఫోకస్ న్యూస్ జులై 12 :

మాడుగులపల్లి మండలం, కల్వలపాలెం గ్రామానికి చెందిన రైతు తిరుగుడు వెంకన్న, తండ్రి తిరుగుడు యేసు, వయస్సు 50 సంవత్సరములు, వృత్తి వ్యవసాయం మరియు ట్రాక్టర్ డ్రైవర్ గా జీవనం కొనసాగిస్తుండు. శుక్రవారం నాడు ఉదయం 9గంటల కు తన ఇంటి నుండి ట్రాక్టర్ తీసుకొని వ్యవసాయ పనుల నిమిత్తం సూర్యాపేట కు వెళుతుండగా, మార్గ మధ్యలో, కుసుమవారిగూడెం గ్రామం వద్ద ట్రాక్టర్ బోల్తా పడి మరణించినట్లు స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు మృతదేహాన్ని



సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. ఈ ప్రమాదం పై పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన నాగరిగారి ప్రీతమ్





**హాజరైన మంత్రులు ఎమ్మెల్యేలు వివిధ కుల సంఘాల నాయకులు**

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 12:

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నగరిగారి ప్రీతమ్ పదవి బాధ్యతలు చేపట్టారు. శుక్రవారం నాడు మాసబ్ ట్యాంక్ లోనీ, తెలంగాణ షెడ్యూల్ కులాల సహకార అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చైర్మన్ గా నగరిగారి ప్రీతమ్ ప్రమాణస్వీకారం చేశారు. ఈ యొక్క కార్యక్రమానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, వివిధ ప్రజా, కుల సంఘాల నాయకులు తదితరులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అంబేద్కర్ సేవ అవార్డు గ్రహీత, డిఫరెంట్లీ ఏబుల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, ఎంప్లాయిస్ రైట్ ప్రొడక్షన్ లీగల్ అడ్వైజర్ కమిటీ సభ్యుడు, రిటైర్డ్ అసిస్టెంట్ డైరెక్టర్, ముక్కు నర్సయ్య హాజరై నగరిగారి ప్రీతమ్ కు శుభాకాంక్షలు తెలిపి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నగరిగారి ప్రీతమ్ ఒక మంచి కమిట్మెంట్ నాయకుడని, గతంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ గా పదవి చేపట్టి ఆ పదవికే వన్నె తెచ్చిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ప్రీతమ్ భవిష్యత్తులో చట్టసభలకు వెళ్లాలని ఆయన కోరినట్లు తెలిపారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కుల సంఘాల నాయకులు హాజరై నగరిగారి ప్రీతమ్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దర్శినాల జంగయ్య, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బక్క జాడ్సన్ కు ఏం జరిగినా ప్రభుత్వానిదే బాధ్యత

**ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న జాడ్సన్ ఆరోగ్యం క్షీణించడంతో ఆందోళన**

**బక్క జాడ్సన్ ఒక్కడు కాదు 30 లక్షల నిరుద్యోగ విద్యార్థుల మనిషి**

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 12:



గత పది రోజులుగా 30 లక్షల మంది నిరుద్యోగులకు న్యాయం చేయాలని, ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న, బక్క జాడ్సన్ ఆరోగ్యం క్షీనిస్తే, చికిత్స చెయ్యలేని స్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉందని, ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ అన్నారు. డీఎస్సీ పోస్ట లు పెంచి, గ్రూప్ 1 పోస్ట్ లను పెంచి 1:100 నిష్పత్తిలో పెంచాలని డిమాండ్ చేస్తున్న నిరుద్యోగుల పక్షాన బక్క జాడ్సన్ అమరన నిరాహార దీక్ష చేస్తుంటే, కనీసం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ హెద్దేవ చేశారు. ఏఎంఎస్ హాస్పిటల్ కు తరలిస్తే, అక్కడి నుంచి బలవంతంగా నిమ్స్ హాస్పిటల్ కు పోలీసులు తరలించారని, అక్కడ కూడా బెడ్లు లేవని, కనీసం ఎమర్జెన్సీ ఉందని కూడా చూడకుండా ట్రీట్మెంట్ చేయడం లేదని ప్రభుత్వాన్ని ఆయన విమర్శించారు. బక్క జాడ్సన్ కు ఏమి జరిగినా కాంగ్రెస్ ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని ఆయన హెచ్చరించారు.

నేటి ఫోకస్ న్యూస్

శనివారం 13, జులై 2024

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు

ఫోకస్ న్యూస్ ప్రతినిధి (.సిర్గాపూర్.) జులై :12

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ (ఎంపిపిఎస్) ప్రాథమిక పాఠశాలలో పదోన్నతి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయుడు భూమయ్యా మాట్లాడుతూ..ఉపాధ్యాయులు విద్యార్థులు తీర్చిదిద్దినట్లు చెప్పారు. కొత్త ఉపాధ్యాయులు కూడా ఇదే స్ఫూర్తితో పని చేయాలని తెలిపారు. ఉపాధ్యాయులకు బదిలీలు సహజమేనని అని చెప్పారు. ఉపాధ్యాయులకు విద్యార్థులు కన్నీటి వీడ్కోలు పలికారు. ఉపాధ్యాయులను వెళ్లానివ్వకుండా ప్రాధేయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిష్యత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ప్రస్తుత పాఠశాల ప్రాథనోపాధ్యాయులు బన్సీలాల్, బదిలీ పై వెళ్లిన ప్రధానోపాధ్యాయులు భూమయ్యా,



ఉపాధ్యాయ బృందం రాములు, థౌర్యా నాయక్, ధర్మేందర్ నాయక్, శివకుమార్ స్వామి, రమాదేవి, పాఠశాల

యస్ఎంసి ఛైర్మెన్ సునీత, పాఠశాల వంటమనుషులు సంగవ్వ, అనూషమ్మ, హెల్పర్ జలీల్, గ్రామస్థులు అహ్మద్ సాబ్, రమేష్, బాలయ్యా ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.






# ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడమే ప్రజా పాలననా..?

### –బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

ప్రజా పాలన అంటే ప్రతిపక్షాలను అరెస్టు చేసి నిర్బంధించడమా అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు ప్రశ్నించారు. శుక్రవారం వనపర్తి కలెక్టరేట్ లో నిర్వహించిన రైతు భరోసా వర్క్ షాప్ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోవడంతో ప్రతిపక్ష పార్టీల వారు మంత్రులను నిలదీస్తారనే భయంతో ముందస్తు అరెస్టులు చేసి నిర్బంధించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా పాలన అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు అరెస్టులు, నిర్బంధాలు చేస్తూ ప్రభుత్వాన్ని ఎన్ని రోజులు కొనసాగిస్తారని ప్రశ్నించారు. అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి సబ్ కమిటీలు, విధి విధానాలు, అభిప్రాయ సేకరణ అంటూ కాలయాపన చేయడం తెలంగాణ రైతాంగాన్ని మోసం చేయడమేనని అన్నారు. కార్యక్రమంలో వాకిటి సుదర్శన్, కాటమోని శ్రీనివాస్ గౌడ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.




# సిర్గాపూర్ ఎస్సైగా వెంకట్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు

ఫోకస్ న్యూస్ ప్రతినిధి (సిర్గాపూర్ ) జులై :12

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలంలో ఎస్సైగా వెంకట్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు ఇక్కడ పనిచేస్తున్న మహిపాల్ రెడ్డి సి సి ఎస్ సంగారెడ్డికి బదిలి అవ్వగా రైకోడ్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న వెంకటరెడ్డి సిర్గాపూర్ కు బదిలీ పై వచ్చారు ఈ సందర్భంగా ఎస్సై వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సిర్గాపూర్ మండల గ్రామాల ప్రజలందరూ శాంతి భద్రతలకు పరిరక్షణకు ప్రజలందరూ సహకరించాలని అన్నారు

# జగద్గురు కాశి పీఠాధిపతి

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్ )



సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణ పరిధిలోని జగద్గురు కాశీ పీఠాధిపతి సదాశివపేటలోని పెద్ద మఠం లోకి జగద్గురు కాశీ పీఠాధిపతి నీ వీరశైవ సమాజం అధ్యక్ష కార్యదర్శులు చీల మల్లన్న, పిల్లోడి విశ్వనాథం విద పండితులచే ఆహ్వానం పలికి జగద్గురు కాశీ పీఠాధిపతికి పాదపూజ మరియు మంగళహారతి ఇచ్చి ఆహ్వానం పలికి ఉన్నారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజం మహిళలు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఫ్రైడే – డ్రై డే కార్యక్రమం





నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్) జులై : 12

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో తేదీ 12 జులై 2024 శుక్రవారం madyanam 1pm గంటలకు సీజనల్ వ్యాధులు(డెంగ్యూ, మలేరియా) ప్రభలకుండా అవగాహనా కార్యక్రమం లో భాగంగా 26 వ వార్డు లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమంను చేపట్టడం జరిగినది, ఈ ఫ్రైడే డ్రై డే కార్యక్రమంనకు గౌరవ మునిసిపల్ ఛైర్మెన్ అపర్ణ పాటిల్ గారు , వైస్ చైర్మన్ చింత గోపాల్ గారు మున్సిపల కమీషనర్ ఉమా Garu, >ksÁ%va counselors , mariyu, AE Rajesh, manager omindersingh, TPS Raghu, Environment engineer Ashok% మునిసిపల్ సిబ్బంది మరియు కాలనీ వాసులు పాల్గొని దోమలు పుట్టకుండా

పూల కుండీలలో నీళ్లు తొలగించుట చేశారు.

టైర్లలో నిలిచి ఉన్న నీరును తొలగించారు.

కుండలలో ఉన్న నీరును తొలగించారు.

ప్రజలందరు ప్రతీ శుక్రవారం డ్రై డే కార్యక్రమంలో పాల్గొని దోమల లార్వా కు ఆవాసం అయిన నీటి నిల్వ లేకుండా చేయాలనీ ఈ సందర్భంగా కోరారు మరియు తడి చెత్త పొడి చెత్త సపరేటుగా ఇవ్వాలని రెండు రకాల డబ్బాలను వార్డ్ ప్రజలకు ఇవ్వటం జరిగింది

# తొర్రూర్ మొబైల్స్ యూనియన్ అసోసియేషన్ ఎన్నిక

తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)జూలై 12

పట్టణ కేంద్రంలోని తొర్రూరు మొబైల్స్ యూనియన్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా జూలూరి కిరణ్ కుమార్, ఉపాధ్యక్షుడిగా జలగం రవికుమార్ ఎన్నికయ్యారు. వారు మాట్లాడుతూ తోరూర్ పట్టణంలోని మొబైల్ షాపులు యాజమాన్యం అంతా కలిసి ఒక యూనియన్ గా ఉండి కస్టమర్ నుంచి వచ్చే సమస్యలను పరిష్కరిస్తూ అలాగే యూనియన్ లో అందరూ బాధ్యతగా క్రమశిక్షణతో మెలగాలని వారు సూచించారు మార్వాడీల యొక్క ఆధిపత్యాన్ని నియంత్రించడం కోసమై మనమంతా కలిసికట్టుగా ఉండి తోరూర్ పట్టణ ప్రజలకి మన వంతు మొబైల్ ఫోన్లో యొక్క సమస్యల పరిష్కారాన్ని తక్కువ ధరలలో చేసి వారి యొక్క మెప్పును పొంది అలాగే యూనియన్ యొక్క



క్రమశిక్షణ కట్టుబాట్లకు లోబడి ముందుకు వెళ్లాలని వారు తీర్మానించారు. కమిటీ లో ప్రధాన కార్యదర్శిగా కొండెల్ల పూర్ణచందర్, రామ్ రెడ్డి, కోశాధికారిగా చింత సందీప్, సహ కోశాధికారిగా లొంక రాజ్ కుమార్ ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మొక్కలు నాటడం సామాజిక బాధ్యత

### –మాజీ జెడ్పీ ఛైర్మన్ లోక్ నాథ్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవడం సామాజిక బాధ్యత అని మాజీ జడ్పీ చైర్ పర్సన్ లోక్ నాథ్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ మాతృ సంస్థ భారతీయ జనసంఘ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకొని ఈనెల 5వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రతి పోలింగ్ బూత్ లో మొక్కలు నాటాలని బిజెపి అగ్రనాయకత్వం ఆదేశించినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు శుక్రవారం వనపర్తి పట్టణంలోని ఎనిమిదవ వార్డులో పట్టణ కార్యదర్శి కడమంచి శివ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు వారన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి పట్టణ ప్రధాన కార్యదర్శి రాయన్న సాగర్ నాయకులు విజయ్ కుమార్ సాగర్ వెంకటయ్య ముత్యాలు చిన్న రాయుడు రమేష్ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.